క్లుప్తంగా

సంపద వనాల ఏర్పాటుకు స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ ప్రేమ్‌చందర్

నార్కట్‌పల్లి : గ్రామపంచాయతీలకు ఆదాయం సమకూర్చుకునేందుకు సంపద వనాలను ఏర్పాటు చేసుకోవాలని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌చందర్ అన్నారు. గురువారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో సంపద వనానికి కావాల్సిన భూమిని ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ భూములను గుర్తించి సంపద వనాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ యాదగిరి, ఇన్‌చార్జ్ ఏపీఓ రాంబాబు తదితరులున్నారు.

ఎంపీడీఓకు ఫిర్యాదు



ఎంపీడీఓ సునీతకు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

కట్టంగూర్ : మండలంలోని బొల్లేపల్లి గ్రామానికి చెందిన గ్రామ సంఘం-1లో నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ సంఘంలోని పలువురు సభ్యులు గురువారం ఎంపీడీఓ పోరెళ్ల సునీతకు, ఏపీఎం కార్యాలయంలో వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ సంఘం లావాదేవీలపై పూర్తిగా విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సుగుణమ్మ, నిర్మల, సైదమ్మ, లక్ష్మి, ధనలక్ష్మి, ప్రమీల తదితరులు ఉన్నారు.

ధర్మసమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఎన్నిక

నల్లగొండ టౌన్ : ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యవర్గాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ నియమించినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు రాంబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన కార్యదర్శులుగా శ్రీను, వెంకన్న, ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులుగా జగన్, శంకర్, గిరి, కార్యదర్శులుగా రవి, వినోద్, మధు, కార్యవర్గ సభ్యులుగా దినేష్‌ను నియమించినట్లు తెలిపారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులు జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

సీఆర్పీల సమస్యలు పరిష్కరించాలని వినతి



భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేస్తున్న సీఆర్‌పీలు

కనగల్ : విద్యాశాఖలో భాగమైన క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (సీఆర్‌పీ)లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరుతూ నల్లగొండ రూరల్ మండల పరిధిలోని జి చెన్నారంలో సాగుతున్న పాదయాత్రలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను గురువారం సీఆర్‌పీలు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. వారిలో టీసీఆర్‌పీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరందాసు సంతోష్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపాటి ప్రవీణ్, సీఆర్పీలు గురిజ మంజుల, సంపూర్ణ తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు సంతాపం



మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : పట్టణ సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని తాటికల్ గ్రామానికి చెందిన నలమాద రాజు, భీమనబోయిన విజయ్ మృతదేహాలను గురువారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. అనంతరం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండేటి మల్లయ్య, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్ సందర్శించి నివాళులర్పించారు.

ఆర్థికసాయం అందజేత..

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నలమాద రాజు, భీమనబోయిన విజయ్‌ల మృతదేహాలను టీపీసీసీ నాయకుడు దైద రవీందర్ సందర్శించి సంతాపం తెలిపారు. వారి కుటుంబాలకు రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట కౌన్సిలర్ గాజుల సుకన్య, గార్లపాటి రవీందర్‌రెడ్డి, వెంకటేష్, జ్యోతిబస్, జానిబాబు, సైదులు, తిరుమలేష్, తదితరులు ఉన్నారు.

గ్రామ గ్రామాన పల్లె ప్రగతి దినోత్సవం



నకిరేకల్ : పారిశుద్ధ్య కార్మికుడిని సన్మానిస్తున్న డీఆర్‌డీఓ కాళిందిని



నార్కట్‌పల్లి : ర్యాలీలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

రామగిరి(నల్లగొండ): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంతో ప్రతి గ్రామం అభివృద్ధి సాధించిందని జెడ్పీ ఫ్లోర్‌లీడర్ పాశం రాంరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం తిప్పర్తి మండలంలోని ఆయా గ్రామపంచాయతీల్లో పల్లె ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తిప్పర్తి మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో భాగంగా నాడు నేడు పల్లె ప్రగతి నివేదికను గ్రామస్తులకు వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యతనిచ్చిందన్నారు. అంతర్గత రోడ్లు, విద్యుత్ సమస్యలు, డ్రెయినేజీల నిర్మాణాలు చేపట్టిందన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ రొట్టెల రమేష్, ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి, నర్సింహాస్వామి, మోష, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని అన్ని గ్రామాల్లో పల్లె ప్రగతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి పంచాయతీ కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలు ఎగురవేశారు. అనంతరం గ్రామసభలు నిర్వహించి పల్లె ప్రగతి ద్వారా గ్రామాల్లో సాధించిన అభివృద్ధిపై వివరించారు. మల్టీపర్పస్ వర్కర్లకు కిట్లు అందజేసి ఉత్తమ సేవలు అందించిన వారిని సన్మానించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు బడుగుల శ్రీనివాస్‌యాదవ్, జటంగి ముత్తమ్మ, జాల వెంకట్‌రెడ్డి, గోలి మంజుల, సీబీ ప్రసాద్, కొండ సరిత, జానకిరాములు, శ్రవణ్, ప్రభాకర్‌రెడ్డి, అశ్విని, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చండూరు : పల్లెలను వేగంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ పల్లెప్రగతి కార్యక్రమాన్ని అమలు చేశారని రాష్ట్ర గీత కార్మికుల ఆర్థిక సహకార సంస్థ చైర్మన్ పల్లె రవికుమార్ అన్నారు. గురువారం చండూరు మండలం బంగారిగడ్డ గ్రామంలో జరిగిన పల్లెప్రగతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యాకూబ్‌నాయక్, సర్పంచ్ వెంకటేశ్ గౌడ్, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చండూరు(గట్టుప్పల) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గట్టుప్పల మండల కేంద్రంలో పల్లె ప్రగతి దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను సర్పంచ్ ఇడెం రోజా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఇడెం కైలాసం, వార్డు సభ్యులు, కార్యదర్శి షఫీ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా పల్లె ప్రగతి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో పల్లె ప్రకృతివనం, డంపింగ్‌యార్డు, సీసీ రోడ్లు వంటివి నిర్మించి వాటి అభివృద్ధికి కృషి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దేవులపల్లి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ జూటూరు తారకరామన్, ఎంపీఓ ఝాన్సీ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కట్టంగూర్ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని డీఆర్‌డీఓ కాళిందిని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గురువారం పల్లె ప్రగతి దినోత్సవాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించి పల్లె ప్రగతి దినోత్సవంలో ఆమె పాల్గొని పల్లెప్రకృతి వనాన్ని పరిశీలించి మాట్లాడారు. ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి జీపీ సిబ్బందికి యూనిఫాంలు, గ్లౌజులు, హెల్మెట్ పరికరాలను, ప్రశంసాపత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తరాల బలరాములు యాదవ్, ఎంపీడీఓ పోరెళ్ల సునీత, ఎంపీఓ అథర్‌ఫర్వేజ్, ఏపీఎం వినోద, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు.

శాలిగౌరారం : మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో గురువారం పల్లెప్రగతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జెడ్పీటీసీ ఎర్ర రణీల, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తేజస్వీ, సింగిల్ విండో చైర్మన్ తాళ్లూరి మురళి, వైస్‌ఎంపీపీ కందుల అనితారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ లక్ష్మయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.



చిట్యాల : గుండ్రాంపల్లిలో పంచాయతీ కార్మికులను సన్మానిస్తున్న సర్పంచ్ రత్నం పుష్ప



తిప్పర్తిలో పారిశుద్ధ్య కార్మికురాలిని సన్మానిస్తున్న జెడ్పీ ఫ్లోర్‌లీడర్ పాశం రాంరెడ్డి



మర్రిగూడ : కుదాభక్షిపల్లిలో ర్యాలీలో పాల్గొన్న జెడ్పీటీసీ సురేందర్‌రెడ్డి



శాలిగౌరారం : అడ్లూరులో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సర్పంచ్ తదితరులు

నకిరేకల్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని చందుపట్ల గ్రామంలో గురువారం పల్లె ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం పంచాయతీ కార్యాలయాల ఎదుట జాతీయ జెండాను ఎగురవేశారు. పంచాయతీ కార్మికులను శాలువాలతో సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ కాళిందిని, ఎంపీడీఓ అండాలు, ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీవెంకన్న, మాజీ సర్పంచ్ కొమ్ము వెంకటేషం, కార్యదర్శి శంకరయ్య తదితరులు ఉన్నారు.

నార్కట్‌పల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు జెడ్పీ సీఈఓ ప్రేమ్‌చందర్ అన్నారు. గురువారం మండలంలోని ఏనుగులదోరి గ్రామంలో నిర్వహించిన పల్లె ప్రగతి, హరితహారం దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యాదగిరి, ఎంపీటీసీలు మేకల రాజిరెడ్డి, పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్, సర్పంచ్‌లు దూదిమెట్ల శ్రవంతి, మహేశ్వరం సతీష్, బాలకృష్ణ, బద్దం వరలక్ష్మి, రామ్‌రెడ్డి, భద్రాచలం, పుష్పలత, శంకర్ తదితరులున్నారు.

చిట్యాల : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో గురువారం పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రత్నం పుష్ప పంచాయతీ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దుబ్బ పద్మకుమార్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కె.మోసీన్, పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, వార్డుసభ్యులు పాల్గొన్నారు.



చండూరు : మాట్లాడుతున్న పల్లె రవికుమార్



కేతేపల్లి : ఇనుపాములలో పంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ వెంకట్‌రెడ్డి



కట్టంగూర్‌లో పల్లెప్రకృతి వనం పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ కాళిందిని, జెడ్పీటీసీ, అధికారులు



గట్టుప్పల మండల కేంద్రంలో పల్లె ప్రగతిలో పాల్గొన్న సర్పంచ్ ఇడెం రోజా, కార్మికులు,

ఎస్‌ఐగా అంతిరెడ్డి బాధ్యతల స్వీకరణ



నర్రా అంతిరెడ్డి

కనగల్ : మండల ఎస్‌ఐగా నర్రా అంతిరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా శాంతి భద్రతల అదుపునకు కృషిచేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయనను సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు శాలువాలతో సత్కరించారు.

ఆర్థికసాయం అందజేత

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన దేగటి నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబాన్ని గురువారం బీజేఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకుడు బచ్చుపల్లి గంగాధర్‌రావు పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పుట్ట జానకిరాములును పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట బెజవాడ లక్ష్మీనారాయణ, మంగినపల్లి వెంకటయ్య, కొమ్ము తిరుమలేష్, పోతుల వెంకన్న, కోటగిరి రాధాకృష్ణ, వెంకన్న, ఎర్ర అశోక్, భరత్, గోపి, ప్రవీణ్, సందీప్, శంకర్ ఉన్నారు.

చండూరు : పటణానికి చెందిన అంజయ్య (65) అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి గురువారం పరామర్శించి రూ.25వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వడ్డేపల్లి భాస్కర్, కోడి గిరి, కల్లెట్ల మారయ్య, వంగూరు యాదయ్య, మల్హార్, ఆవుల అశోక్, వెంకటేశం, సురేష్ ఉన్నారు.

రూ.10వేలు అందజేత..

అదేవిధంగా మృతుడు అంజయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాల్వాయి స్రవంతి రూ.10వేల నగదు పంపించగా స్థానిక ఆ పార్టీ నేతలు మంచుకొండ సంజయ్, పన్నాల లింగయ్య, వెంకటేశ్వర్లు, మారయ్య, అంజయ్య, వంగూరి యాదయ్య అందజేశారు.

న్యాయవాదులకు రక్షణ కల్పించాలి



మాట్లాడుతున్న నేతి రఘుపతి

రామగిరి(నల్లగొండ) : న్యాయవాదులకు రక్షణ కల్పించేందుకు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి రఘుపతి అన్నారు. గురువారం జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రవేశపెట్టేంత వరకు పోరాడుతామన్నారు. అదే విధంగా ఎమ్మెల్యేలు, ఎంపీలకు వినతిపత్రాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. సమావేశంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జనిగల రవికుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం


- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లింగయ్య

నార్కట్‌పల్లి : ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం పట్టణంలో రూ.20లక్షలతో చేపట్టనున్న హెల్త్ సబ్‌సెంటర్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిందని, అందులో భాగంగానే గల్లీ దవాఖాన ఏర్పాటు కోసం సబ్ సెంటర్‌ను ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలను పొందాలన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్సతో పాటు పరీక్షలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, ఎంపీటీసీలు మేక రాజిరెడ్డి, ముత్తయ్య, దుబ్బాక పావని, శ్రీధర్, పాశం శ్రీనివాస్‌రెడ్డి, సీహెచ్ శ్రీరాములు, ఏఎన్‌ఎం నాగమణి, గీత, అంగన్‌వాడీ టీచరు భాగ్యమ్మ, విష్ణుమూర్తి, మహేష్ తదితరులున్నారు.

కంఠమహేశ్వర స్వామి ఆలయానికి ఎమ్మెల్యే విరాళం




ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

కనగల్ : మండల పరిధిలోని పర్వతగిరి గ్రామంలో నూతనంగా నిర్మించిన గౌడ కులస్తుల ఆరాధ్యదైవం కంఠమహేశ్వర స్వామి సూరమాంబ దేవిల ఆలయానికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి రూ.2,26,116 విరాళాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ ప్రాంగణంలో రూ.1,50వేలతో సీసీ రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ దోటి శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ చనగాని అంజమ్మరామచంద్రు, ఎంపీటీసీ నకిరేకంటి శైలజసైదులు, ఎర్రమాద వెంకట్‌రెడ్డి, మాజీ చైర్మన్ నల్లబోతు యాదగిరి, యూత్ అధ్యక్షుడు చనగాని నాగరాజు, రామకృష్ణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

మండల పరిధిలోని బోయినపల్లి గ్రామానికి చెందిన సింగం సత్తయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి స్థానిక బీఆర్‌ఎస్ నాయకుల ద్వారా రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కరీంపాష, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, దోటి శ్రీనివాస్, యాదయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మట్టి తరలించే వారిపై చర్య తీసుకోవాలి



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న కుమ్మరి కులస్తులు

మర్రిగూడ : మండల పరిధిలోని తిరగండ్లపల్లి గ్రామానికి చెందిన కుమ్మరికుంట నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తిరగండ్లపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి కులస్తులు కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు గురువారం వినతిపత్రం అందచేసి మాట్లాడారు. పూర్వీకుల నుంచి ఇప్పటివరకు తిరగండ్లపల్లి గ్రామంలోని కుమ్మరికుంట నుంచి మట్టిని తీసుకొచ్చి కుండలను తయారుచేస్తూ జీవనం సాగిస్తున్నామని, కాగా కొంతమంది అక్రమార్కులు కుంటలోని మట్టిని ట్రాక్టర్లతో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ మా వృత్తిపై దెబ్బకొడ్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుమ్మరి కుంట నుంచి మట్టిని తరలించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, కోటయ్య, జంగమయ్య, రవి, ఎల్లయ్య, నీలకంఠం రాములు తదితరులు పాల్గొన్నారు.

నీలగిరిలో బయోమైనింగ్ ప్లాంట్!

- త్వరలోనే ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు
- మున్సిపల్ డంపింగ్ యార్డు శుభ్రతకు చర్యలు
- చెత్తతో ఎరువు, విద్యుత్ ఉత్పత్తి చేయాలని నిర్ణయం
- ఇప్పటికే పూర్తయిన టెండర్ల ప్రక్రియ



నల్లగొండ మున్సిపల్ పరిధిలోని శేషమ్మగూడెంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు

నల్లగొండ టూటౌన్ : నీలగిరి మున్సిపాలిటీ పరిధిలోని శేషమ్మగూడెంలో గల చెత్త డంపింగ్‌యార్డులో బయోమైనింగ్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద మున్సిపాలిటీల్లోని డంపింగ్ యార్డుల్లో కుప్పలుగా చెత్త పేరుకుపోవడంతో తీవ్రమైన దుర్వాసన వస్తోంది. దీనికితోడు డంపింగ్ యార్డుల్లో ఇప్పటికే డంప్ చేసిన చెత్త కుప్పలతో కొత్తగా చెత్తను తీసుకొచ్చి పోసేందుకు స్థలాభావం ఏర్పడుతోంది. దీంతో ఆయా యార్డుల్లో ఉన్న చెత్త కుప్పలను తొలగిస్తూ.. అందులోని వ్యర్థాలను దేనికి దానికే వేరు చేసేందుకు ప్రభుత్వం బయోమైనింగ్ ప్లాంట్ల ఏర్పాటుకు సిద్ధమైంది.

చెత్తతో విద్యుదుత్పత్తి చేయాలని..

మున్సిపాలిటీ పరిధిలోని శేషమ్మగూడెంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి దాదాపు 25 ఏళ్లఅవుతోంది. పట్టణ పరిధిలోని వివిధ వార్డుల ప్రజలు చెత్త, ప్లాస్టిక్ సామగ్రి, పాత బట్టలు, చెప్పులు, కవర్లు, టైర్లు, బ్రష్‌లు, కుర్చీలు తదితర పాత వస్తువులు, పనికిరాని వాటిని మున్సిపల్ వాహనాల్లో వేస్తుండడంతో సిబ్బంది తీసుకొచ్చి డంపింగ్ యార్డులో డంప్ చేస్తున్నారు. దాంతో చెత్త కుప్పలు భారీగా పేరుకుపోయాయి. పొడి తడి చెత్తను కంపోస్ట్ ఎరువుగా తయారు చేస్తున్నా అది పూర్తి స్థాయిలో చేయడానికి సిబ్బందికి పలు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. అదే విధంగా పొడి చెత్త మొత్తం గుట్టలు, గుట్టలుగా ఉండిపోతుంది. దీంతో ఇబ్బందులు తలెత్తనున్నాయని గ్రహించిన ప్రభుత్వం ఆ చెత్తను తొలగించేందుకు బయోమైనింగ్ ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేయాలని భావిస్తోంది. ప్రైవేట్ ఏజెన్సీలకు కాంట్రాక్ట్ ఇవ్వడం ద్వారా ఇక్కడి చెత్త, వ్యర్థ పదార్థాలతో తయారు చేసే విద్యుత్‌ను విక్రయిస్తారు. ఇక్కడ చెత్త అంతా క్లీన్ చేస్తే మరో 25ఏళ్ల పాటు ఇబ్బందులు ఉండవని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు.

లక్ష మెట్రిక్ టన్నుల చెత్త..

డంపింగ్ యార్డులో ప్రస్తుతం లక్ష మెట్రిక్ టన్నుల చెత్త కుప్పలు ఉన్నట్లు అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. బయో మైనింగ్ ప్లాంట్ ఏర్పాటుతో లక్ష మెట్రిక్ టన్నుల చెత్తలో తడి చెత్తను ఎరువుగా, మిగతా పొడి చెత్త కుప్పలతో విద్యుత్ తయారు చేయనున్నారు. ఈ ప్లాంట్ సహాయంతో చెత్తను పూర్తిగా వేరు చేసి విద్యుత్ తయారు చేయడానికి ఉపయోగించనున్నారు. ఇప్పటికే ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి టెండర్ ప్రక్రియ కూడా పూర్తయింది. మరో రెండు నెలల లోపు ప్లాంట్ ఏర్పాటయ్యే అవకాశం ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు.

రోజుకు 100 మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ

మున్సిపాలిటీ పరిధిలోని 48 వార్డుల్లో ప్రతిరోజూ సిబ్బంది 100 మెట్రిక్ టన్నుల చెత్త సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. మున్సిపల్ యంత్రాంగం అధికారిక లెక్కల ప్రకారం అయితే రోజుకు 96 మెట్రిక్ టన్నుల 40 కేజీల చెత్త సేకరిస్తున్నారు. ఇలా నెల రోజుల్లోనే మూడు వేల మెట్రిక్ టన్నుల చెత్త డంపింగ్ యార్డుకు తరలుతుంది. దీనిలో తడి చెత్తను ఎరువుగా తయారు చేస్తుండగా మిగతా చెత్తంతా అలాగే నిల్వ ఉంటోంది.


త్వరలోనే ప్లాంట్ ఏర్పాటు



డంపింగ్ యార్డులో త్వరలోనే బయో మైనింగ్ ప్లాంట్ ఏర్పాటు కానుంది. దీంతో చెత్త కుప్పలను మొత్తం రీసైక్లింగ్ చేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. తద్వారా చెత్త కుప్పలన్నీ తొలగిపోయి డంపింగ్ యార్డు స్థలమంతా శుభ్రం కానుంది. ప్లాంట్ ఏర్పాటుకు రాష్ట్ర స్థాయిలో టెండర్ల ప్రక్రియ పూర్తయింది.

– కేవీ.రమణాచారి, మున్సిపల్ కమిషనర్, నల్లగొండ

వ్యాపారంలో మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



వ్యాపారంలో జరిగే మోసాలను వివరిస్తున్న లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ వి.శ్రీనివాసులు

రామగిరి(నల్లగొండ) : వస్తువుల కొనుగోలు విషయంలో వ్యాపారంలో జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ వి.శ్రీనివాసులు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి, తిప్పర్తి గ్రామాల్లో తూకాల్లో జరిగే అవకతవకలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కిరాణా దుకాణాల్లో తూకం వేసేటప్పుడు, పాలు, పెట్రోలు కొనే సమయంలో ఏ విధమైన మోసాలకు పాల్పడతారో వివరించారు. హాల్‌మార్క్ ఉన్న బంగారాన్ని మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. వస్తువు కొన్న వెంటనే రశీదు తీసుకోని భద్రపర్చుకోవాలన్నారు. వ్యాపారస్తులు అవకతవకలకు పాల్పడితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, సిబ్బంది సైదులు, సర్పంచ్ రొట్టెల రమేష్, సెక్రటరీ నర్సింహాస్వామి, మోష తదితరులు పాల్గొన్నారు.


ఇబ్బందులు పడొద్దు

నార్కట్‌పల్లి : ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష ఆర్థిక సాయం కోసం దరఖాస్తులు చేసుకునే బీసీ కులాల వారు సమర్పించాల్సిన ధ్రువపత్రాల విషయంలో ఇబ్బందులు పడొద్దని, 2021నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఇచ్చినవి ధ్రువపత్రాలు చెల్లుబాటు అవుతాయని తహసీల్దార్ సైదులు గురువారం తెలిపారు.

జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారిపై గురువారం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంతో రహదారిపై కాసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఓ కారు ముందు వెళ్తున్న లారీని అదుపుతప్పి ఢీకొట్టింది. ఈ ప్రమాదంతో కారులోని ఇద్దరికి గాయాలయ్యాయి.

ఘనంగా ఐఎస్‌ఓ ఆవిర్భావ దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న రవితేజ

మునుగోడు : మండల కేంద్రంలో ఇండియన్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (ఐఎస్‌ఓ) ఆవిర్భావ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నాలుగేళ్లుగా సంఘం చేపట్టిన ఆందోళనలు, సాధించిన విజయాలను సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పందుల రవితేజ వివరించారు. అనంతరం సంఘం అధ్యక్షుడు రవితేజ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. సమావేశంలో సంఘం నాయకులు కొండపల్లి శ్రీరామ్, సత్యనారాయణ, సరేందర్, శివ, రాపోలు నరేష్, చంద్రశేఖర్, స్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.